# INDIAN PSYCHIATRIC SOCIETY
## TELANGANA STATE BRANCH

# జూన్ 26న
# ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**1. మాదక ద్రవ్యాలు అని వేటిని అంటారు :**

ఎలాంటి మత్తు పదార్థమైన మానవుని నాడీ మండలంపైన పనిచేసి వాటికి బానిస అయ్యి, ఆ మత్తు పదార్థం అలవాటుగా మారితే వాటిని మాదక ద్రవ్యాలు అంటారు.

**2. మాదక ద్రవ్యాలలో ఎన్నిరకాలు ఉన్నాయి :**

వీటిలో చాలా రకాలు ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా మన రాష్ట్రంలో చాలా మంది క్రింది మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారు.

- అల్కహోల్ - కల్లు, గుల్‌ఫారం, గుడుంబా
- సిగరెట్, బీడి, గుట్కా, జర్థా, తంబాకు
- గంజాయి, బంగ్
- నల్లమందు, కోడైన్ దగ్గు మందు, పెథిడిన్
- హెరాయిన్
- కొకైన్, అంఫిటమైన్
- నిద్రమాత్రలు మొదలగునవి.

**3. ఈ మాదక ద్రవ్యాలకు బానిస కావడానికి కారణం ఏమిటి ?**

ఈ మాదక ద్రవ్యాలను అనుకోకుండా ఏదైనా సందర్భములో మొదటిసారిగా తీసుకొన్నప్పడు ఇవి నాడీ మండలానికి చేరి మన మెదడులోని నాడీ కణాలను ఉత్తేజపరచడం ద్వారా డోపమైన్ అనే రసాయన పదార్థం విడుదల కావడం జరుగుతుంది. దాని వలన ద్వారా మత్తుగా, హుషారుగా ఉన్నట్లు అనుభూతిని పొందుతారు. ఈ అనుభూతి మరల మరల పొందే ప్రయత్నంలో వీటికి బానిస అవుతున్నారు.

**4. ఆల్కహాల్ తీసుకోవడం వలన కలిగే దుష్పరిమాణాలు ఏమిటి ?**

అల్కహోల్, గుల్‌ఫారం, గుడుంబా లాంటివి సేవించడం ద్వారా కాలేయం, మెదడు, వెన్నుపాము, గుండె, మూత్రపిండాలు చెడిపోయే అవకాశం ఉంది.

**కాలేయం -** సిర్రోసిస్, కామెర్లు, క్యాన్సర్, ఫ్యాటిలివర్, కాలేయం వాపు

**గుండె -** గుండెపోటు, రక్తపోటు, గుండెవాపు

**మెదడు -** మతిమరుపు, పక్షవాతం, మూర్చవ్యాధి, మానసిక సమస్యలు

మూత్రపిండాలు - (Renal Failure) సెక్స్ సమస్యలు

**5. సిగరెట్, బీడి, గుట్కాలు తీసుకోవడం వలన కలిగే దుష్పరిణామాలు ఏమిటి ?**

**ఊపిరితిత్తులు** : బ్రాంకైటిస్, అస్తమా, క్యాన్సర్

**రక్తనాళాలు** : అధిక రక్తపోటు, రక్తనాళాలు సంకోచించడం శుక్రకణాల సంఖ్య తగ్గడం, అంగస్తంభన సమస్యలు, శీఘ్రస్కలనం.

**6. మత్తు పదార్థాలు తీసుకోవడం వలన ఎలాంటి మానసిక సమస్యలు వస్తాయి ?**

ఆందోళన (Anxiety) డిప్రెషన్, ఆత్మహత్య ఆలోచనలు రావడం నేరప్రవృత్తి పెరగడం, కుటుంబంలో గొడవలు రావడం, భార్య భర్తల మధ్య గొడవలు రావడం, వీటి వలన జీవితంలో ఆర్థికంగా మానసికంగా కృంగిపోయే అవకాశం ఉంది.

**7. మత్తు పదార్థాలు మాన్పించడంలో సమాజం యొక్క బాధ్యత ఏమిటి ?**

సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నట్లయితే మన చుట్టు ప్రక్కల ఉన్న వారిని మత్తు పదార్థాల బారి నుండి కాపాడే అవకాశం ఉంటుంది.

**8. మత్తు పదార్థాలు మాన్పించుటకు చికిత్స ఎలా ఉంటుంది ?**

ఎవరయితే అల్కహాల్, గుల్ఫారం, గుడుంబా, సిగరెట్, గుట్కా గంజాయి, తంబాకు, నిద్రమాత్రలు, నల్లమందు, వైట్నర్, కొకైన్, హెరాయిన్ లాంటి మత్తు పదార్థాలకు బానిస అయిన వారికి డీ - టాక్సిపికేషన్ **(Detoxification)** మరియు డీ - అడిక్షన్ **(Deaddiction)** అనే అధునాతనమైన వైద్యం ద్వారా మానసిక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయడం ద్వారా వీటి నుండి విముక్తి పొందవచ్చు.


**Dr. Minhajzafar Nasirabadi**
President

**Dr. Ashok Alimichandani**
Vice-President

**Dr. Vishal Akula**
General Secretary

**Dr. Anitha Rayirala**
Treasurer

**Dr. M. Rama Subba Reddy**
Representative to South Zone

**Dr. Phanikanth Kondaparthi**
Editor

**Dr. V. George Reddy**
Imm. Past President

**Dr. K. Pavan Kumar**
Imm. Past Secretary

**Dr. K. Narayan Rao**
Imm. Past Treasurer

**Dr. P. Saikrishna**
Imm. Past Editor